# మహిళల రక్షణకు కమిటీలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్.. చిత్రంలో డీఆర్‌డీవో క్రాంతి, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్, ఎస్పీ రెమా రాజేశ్వరి, ఇన్‌ఛార్జి జేసీ స్వర్ణలత, జడ్పీ సీఈవో యాదయ్య

**మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే :** జిల్లాను మహిళా రక్షణ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) ఆధ్వర్యంలో మహిళల రక్షణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. మహిళలు పనిచేసే చోట వేధింపుల నివారణ కమిటీలు వేయాలని సూచించారు. ఆయా శాఖల్లో ఈ కమిటీల ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ మహిళల సాదక బాధకాలు తెలుసుకోవాలన్నారు. జిల్లా పరిసరాల్లో దిశ వంటి సంఘటన చోటు చేసుకోవడం బాధ కలిగించిందన్నారు. మహిళల రక్షణ సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ గౌరవంగా మెలగాలన్నారు. తల్లిదండ్రులను పిల్లలను సామాజిక స్పృహతో, బాధ్యతతో పెంచాలన్నారు. ఆడపిల్లలు, మగపిల్లలంటూ వేర్వేరుగా పెంచొద్దని ఇద్దర్నీ సమానంగా పెంచాలని సూచించారు. ఎస్పీ రెమా రాజేశ్వరి మాట్లాడుతూ మహిళా రక్షణకు జిల్లాలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.' షీ' బృందాలు బాగా పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మహిళల రక్షణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎక్కడైనా వెళ్లినపుడు ఆపదలో ఉన్నప్పుడు వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని వెంటనే సాయం అందిస్తారని గుర్తుచేశారు. ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ మాట్లాడుతూ దిశ సంఘటన ఎంతో బాధ కలిగించిందన్నారు. మహిళా రక్షణకు పకడ్బందీ వ్యవస్థలున్నా మృగాళ్లు రెచ్చిపోతున్నారన్నారు. ఇలాంటి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వి.క్రాంతి, జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ స్వర్ణలత, జడ్పీ సీఈవో యాదయ్య, డీపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయము :: కొల్లాపూర్

నాగర్‌కర్నూల్ జిల్లా

ఫైల్ నెం. జి1/115/2019 తేది: 03-12-2019

### పత్రికా ప్రకటన

రాష్ట్ర ప్రభుత్వము జి.వో.ఆర్‌టి.నెం. 795 ఎం.ఎ. & యు.డి. (ఎం.ఏ) డిపార్ట్‌మెంట్, తేది: 03-12-2019 ద్వారా పురపాలక వార్డుల విభజన ప్రక్రియ నిమిత్తము నిర్దీత గడువు నిర్ణయించుతూ షెడ్యూల్ ప్రకటించనైనది. షెడ్యూల్ గడువునుసరించి వార్డుల విభజన డ్రాఫ్ట్ తయారు చేయబడినది. మరియు అట్టి డ్రాఫ్ట్ వార్డుల విభజన యందు ప్రజల ద్వారా ఏవేని సూచనలు మరియు సలహాలు యున్నచో తేది 03-12-2019 నుండి 9-12-2019 (7 రోజులు) సాయంత్రం 5.00 గంటల వరకు వ్రాతపూర్వకంగా కమిషనర్, పురపాలక సంఘం, కొల్లాపూర్ గారికి సమర్పించవలసినదిగా కోరనైనది.

వార్డుల విభజన వివరములు

-: వార్డుల విభజన వివరాలు :-

**KOLLAPUR MUNICIPALITY DRAFT WARD DELIMITATION**

| New Ward No | House No | | Total Voters Strength | Locality | Average |
|---|---|---|---|---|---|
| | From | To | | | |
| 1 | 1-9-25 | 1-9-107/1 | 924 | Madhavaswamy Temple Colony | 960 |
| 2 | 1-1 | 3-6 | 918 | Chukkaipally | 960 |
| 3 | 3-7<br>4-1<br>2-17-1 | 3-Last No<br>6-81<br>2-17-64 | 917 | Chukkaipally<br>SC Chukkaipally Colony Part | 960 |
| 4 | 2-17-65<br>2-16-1 | 2-17-205<br>2-16-Last No | 973 | SC Chukkaipally Colony Part | 960 |
| 5 | 2-19-1<br>2-18-1<br>2-20-1 | 2-19-Last No<br>2-18-171<br>2-20-98 | 957 | Rangadas Conony<br>SC Colony<br>Old Police<br>Station, Kanyakaparameshwari Temple | 960 |
| 6. | 2-20-99<br>3-21-1<br>3-11-1<br>3-23-1 | 2-20-Last No<br>3-22- Last No<br>2-11-15<br>3-23-104 | 917 | Old Police Station Part,<br>Dr.Heema Kumari Hospital Road<br>Anjaneya Temple Kollapur | 960 |
| 7 | 3-24-1<br>3-25-1 | 3-24-Last No<br>3-25-65 | 927 | Rajaka Veedhi<br>Godhal Mahela, Amaragiri Colony | 960 |
| 8 | 3-25-66<br>3-26-1 | 3-25-Last No<br>3-26-163 | 930 | Valmiki Rachha Katta,<br>Sri Krishna Colony | 960 |
| 9 | 1-1-1<br>1-2-1 | 1-1-Last No<br>1-2-36/2 | 932 | Chowni Street Nagashetty Nagar | 960 |
| 10 | 1-2-36/3<br>1-3-1 | 1-2-Last No<br>1-3-135 | 947 | Venkateshwara Talkies Colony | 960 |
| 11 | 1-3-136<br>1-4-1 | 1-3-Last No<br>1-4-57 | 996 | Indira Colony, Jayashankar Colony | 960 |
| 12 | 1-4-58<br>1-5-1 | 1-4-Last No<br>1-5-119 | 967 | Jamen Gadda Colony | 960 |
| 13 | 1-5-120<br>1-6-1<br>1-7-1 | 1-5-Last No<br>1-6-Last No<br>1-7-43 | 983 | Old Peerla Chavidi, Pentlavelly Road,<br>College Main Road. | 960 |
| 14 | 1-1<br>1-1 | 1-140/A<br>1-140 | 992 | Narasingaraopally, Narasimhapuram<br>(Remove 90 Voters i.e. 1 to 90 Munucipal Serial No) | 960 |
| 15 | 3-140<br>1-1<br>(Addining 90 Voters i.e.<br>1 to 90 Municipal Serial No) | 3-333<br>3-242 | 997 | Narasimhapuram, Chowtabetla<br>(Remove 60 Voters i.e 808 to<br>953 Municipal Serial No) | 960 |
| 16 | 1-7-44<br>1-8-1<br>(Addining 60 Voters i.e.<br>808 to 953 Municipal Serial No) | 1-7-Last<br>1-8-152 | 992 | College Main Road, MLA Colony,<br>Teachers Colony | 960 |
| 17 | 1-9-108<br>2-15-71/1 | 1-9-449<br>2-15-82/1 | 973 | Sathya Sai Talkies Colony,<br>Yerukali Veedhi<br>Gangamma Temple Colony. | 960 |
| 18 | 2-14-1<br>2-15-1<br>2-15-82/3 | 2-14-Last No.<br>2-15-71<br>2-15-194 | 1002 | Telugu Veedhi<br>Laxmi Colony | 960 |
| 19 | 2-11-110 | 2-11-Last No. | 995 | Raja Veedhi | 960 |
| 20 | 2-11-16<br>1-10-1 | 2-11-109<br>1-10-Last No. | 993 | Court Veedhi<br>Raja Palace Back Side Colony | 960 |
| | | | 19232 | | |

**Sd/- Commissioner**
Kollapur Minicipality